

## కదిలి, కాల్వ ఆలయాల హుండీ లెక్కింపు

దిలావర్‌పూర్,ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కదిలి పాపహరేశ్వర దేవస్థానం, కాల్వలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీలను మంగళవారం లెక్కించారు.కదిలిదేవాలయం హుండీ ద్వారా రూ.4,54,008ల నగదు,ప్రత్యేక దర్శనం, అభిషేకపూజ, అన్నదానం టికెట్లద్వారా రూ. 2,06,922లు మొత్తం రూ.6,60,930ల ఆదాయం వచ్చింది.కాల్వలక్ష్మీ నరసింహస్వామి ఆలయహుండీ ద్వారా రూ.3,28,422ల నగదు,టికెట్లద్వారా రూ.1,07,100లు మొత్తం రూ.4,25,522ల ఆదాయం లభించింది. హుండీల లెక్కింపులో ఆయాఆలయాల ధర్మకర్తలు, కార్యని ర్వాహ ణ అధికారి భూమయ్య, ఆయాఆలయాల రికార్డ్ అసిస్టెంట్‌లు భక్తులు పాల్గొన్నారు.


## భైంసాలో భారీ పోలీసు బందోబస్తు

» సమస్యాత్మక ప్రాంతాల్లోపోలీసుల పర్యవేక్షణ
» తరలివస్తున్న అదనపు పోలీసు బలగాలు



భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ

భైంసా,ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మతకల్లోలిత ప్రాంతంగా ముద్రపడ్డ భైంసా పట్టణ పరిధిలో వినాయక చవితి వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావీయకుండా ఉండేందుకు గాను పోలీసుశాఖ భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది. గతంలో చోటు చేసుకున్న వివిధ దురదృష్టకమైన సంఘటనలను దృష్టిలో పెట్టుకొనిప్రణాళికబద్ధమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఏఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో టౌన్ సీఐ గోపినాథ్,ఎస్సై నవనీత్‌రెడ్డి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.పట్టణంలోని 26వార్డులను 3జోన్లుగా,7 సెక్టారులుగా విభజించి భద్రతా చర్యలు చేపట్టారు.పట్టణ పరిధిలోని సమస్యాత్మక, వివాదాస్పద ప్రాంతాలతో పాటు ప్రధాన కూడలీలు,ఆలయాలు,ప్రార్థన మందిరాల వద్ద మొత్తం 27 పోలీసు పికెటింగ్‌లను ఏర్పాటు చేశారు. వీటితో పాటు 4 పెట్రోలింగ్ టీంలు నిరంతరం పర్యవేక్షణ జరుపనున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులు వేడుకల ప్రక్రియ ముగిసేంత విధులు నిర్వహించనున్నారు. ఒక్కో జోన్ పరిధిలో ప్రత్యేక అధికారిగాఎస్సై, ఎఎస్సై, నల్గురు పోలీసు కానిస్టేబుళ్ల బృందం రౌండ్‌ది క్లాక్ పర్యవేక్షణ చేపట్టనున్నారు.అన్ని ప్రాంతాల్లోనూ ప్రతినిత్యం డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీంలు తనిఖీలు, పరిశీలనలు చేపట్టనున్నాయి.అతిసమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా కెమెరాలతో నిరంతరం పరిశీలనలు జరుపనున్నారు. ఒక్కో గణేష్ మండపం వద్ద కానిస్టేబుల్ లేదా హోంగార్డులను బందోబస్తు కోసం నియమించనున్నారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనోత్సవం వరకు సంబంధిత కానిస్టేబుళ్ల, హోంగార్డులు అక్కడే విధులు చేపట్టనున్నారు. డివిజన్ పరిధిలోని పోలీసులతో పాటు రెండు బెటాలియన్లకు సంబంధించిన ప్రత్యేక పోలీసు బలగాలు బందోబస్తులో పాల్గొననున్నాయి.




ఎన్పీడీసీఎల్‌లో..

# కమాండ్ కంట్రోల్ సిస్టం

» తెరపైకి న్యూ టెక్నాలజీ
» కరెంటు సరఫరా అంతరాయానికి అడ్డుకట్ట
» అందుబాటులోకి చాట్ బాట్, ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం
» 33, 11 కేవీ పోల్స్‌కు యూనిక్ నెంబర్లు
» అన్ని సిస్టంలు సబ్ స్టేషన్‌కు లింకేజీ

నిర్మల్,ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ తరహాలోనే విద్యుత్ సరఫరా వ్యవస్థలో కూడా ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం అనేక కొత్తసంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగానే విద్యుత్ వినియోగదారులకు కరెంటు సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతోంది. ఆధునిక టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ సంస్థ పని తీరును మెరుగుపరుచుకోవడం అలాగే కోతలు లేకుండా వినియోగదారులకు కరెంటు సరఫరా చేయడం,బిల్లులు సక్రమంగావసూలు చేయడం,తమకు అందే ఫిర్యాదుల పైతక్షణమే చర్యలు తీసుకోవడం లాంటి వాటి పై విద్యుత్‌శాఖ ఫోకస్ పెడుతుంది. దీనికోసం నిర్వహణ వ్యవహారం అంతా ఇక ఆన్‌లైన్‌లోనే చేపట్టేందుకు ఎన్పీడీసీఎల్ సిద్ధమైంది. ఇప్పటికే పలు యాప్‌లను అమలులోకి తెచ్చిన ఆ సంస్థ ఇక కమాండ్ కంట్రోల్ సిస్టం ఏర్పాటు చేసి బిల్లింగ్, కలెక్షన్, ఇంటరప్షన్, కంప్లైంట్స్ లాంటి వివరాలన్నింటినీ ఒకేచోట అందుబాటులో ఉంచబోతోంది. కరెంటు సరఫరాకు అంతరాయం ఎక్కడ ఏర్పడిందోనన్న విషయాన్ని అప్పటికప్పుడే తెలుసుకునేందుకు కూడా ఆ సంస్థ పలు చర్యలు చేపట్టింది. 33 అలాగే 11 కేవీ విద్యుత్ స్తంభాలకు యూనిక్ నెంబర్లను కేటాయించింది. ఈ పోల్ నెంబర్ ద్వారా లోకేషన్ మ్యాపింగ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్‌లలో ఏర్పడే అంతరాయాలను గుర్తించనున్నారు.

● డిస్కం సమాచారం కోసం డాష్ బోర్డ్ అప్లికేషన్

డిస్కంకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందరికీ అందుబాటులో ఉంచేందుకు కోసం డాష్ బోర్డ్ అప్లికేషన్‌ను ఈ సంస్థ తెరపైకి తెస్తుంది. దీని కారణంగా వర్క్ ఫోర్స్ మేనేజ్మెంట్, అవుటేజ్ మేనేజ్మెంట్ సిస్టం, డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్, కస్టమర్ పోర్టల్ సిటిజెన్ మేనేజ్మెంట్ సిస్టం, మీటర్ డాటా మేనేజ్మెంట్‌కు సంబంధించిన అంశాలన్నింటినీ ఇటు సంబంధిత అధికారులు, సిబ్బంది అటు సాధారణ విద్యుత్ వినియోగదారులు తెలుసుకునే అవకాశం ఏర్పడబోతోంది. అలాగే కరెంటు సరఫరాలో జరుగుతున్న అంతరాయాలను లెక్కించేందుకు రెండు కొత్త ఇండెక్స్ సిస్టంలను అమలు చేయనున్నారు. సిస్టం యావరేజ్ ఇంటరప్షన్ డురేషన్ ఇండెక్స్ (సైదీ), అలాగే సిస్టం యావరేజ్ ఇంటరప్షన్ ఫ్రీక్వెన్సీ ఇండెక్స్ (సైఫీ)లతో విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాలను రోజువారీగా లెక్కించనున్నారు. దీంతో కరెంటు సరఫరాలో సగటుతో పాటు మొత్తం ఎన్నిసార్లు అంతరాయం జరిగిందనే విషయాలను తెలుసుకునేందుకు రియల్ టైం డాటా అందుబాటులోకి రానుంది. ఈ వివరాలన్నింటిని ఏడాది పాటు అందుబాటులో కూడా ఉంచబోతున్నారు.

● చాట్ బోట్‌లో సమాచారం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా కొనసాగుతున్న చాట్ బోట్‌లో ఎన్పీ డీసీఎల్ సంస్థకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచనున్నారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టంను అందుబాటులో ఉంచి కమాండ్ కంట్రోల్ సిస్టంలోని వివరాలన్నింటినీ తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. అలాగే అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ అనే సిస్టం కూడా అమలు చేస్తున్నారు. 33, 11 కేవీ విద్యుత్ స్తంభాలకు యూనిక్‌నెంబర్‌ను కేటాయించి ఆ పోల్‌ల వారీగా వాటి నెంబర్లతో లోకేషన్ మ్యాపింగ్ చేపడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్‌లలో ఏర్పడే అంతరాయాలనుఎప్పటికప్పుడు తొలగించను న్నారు.

## ముగిసిన ఇండక్షన్ ప్రోగ్రాం



మాట్లాడుతున్న వీసీగోవర్ధన్

బాసర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్‌జీయూ కేటీ ఇంజనీరింగ్‌లో అడుగు పెడుతున్న విద్యార్థుల కోసం నిర్వహించిన స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. వారం రోజుల పాటు సాగిన ఈ ఇండక్షన్ కార్యక్రమంలో విద్యార్థులకు విద్య, వ్యక్తిత్వ వికాసం, మానవ విలువలు, నిర్ణాయాలు తీసుకోవడం, వ్యక్తిగత అభివృద్ధి వంటి విభిన్న అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మోటివేషన్ సెషన్లు, కెరీర్ ప్లానింగ్ గైడెన్స్ సెషన్లు, డ్యాన్స్, మ్యూజిక్ సృష్టి కార్యక్రమాలు వారికి కొత్త ఉత్సాహాన్ని కలిగించాయి. వీటితో పాటు అకాడమిక్స్, మానవ విలువలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, నిర్ణ సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం, కళలు, సంస్కృతి, వ్యాపారారంభం వంటి అంశాలు విద్యార్థులకు పరిచయం చేశారు. ఎన్ఎస్ఎస్, కెరీర్ ప్లానింగ్, కమ్యూనికేషన్, స్టూడెంట్ వెల్ఫేర్‌తో పాటు బ్రాంచ్ విజిట్స్ సృజనాత్మక కార్యక్రమాలువిద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సాగాయి. ఈ కార్యక్రమంలో వీసీగోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, అసోసియేట్ డీన్లు చంద్రశేఖర్, మహేష్, విఠల్, ఇంజనీరింగ్ విభాగాధిపతులు ఉపేందర్, భావ్‌సింగ్, వినయ్, కోఆర్డినేటర్ తేజస్వి,సైదులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి పనుల పరిశీలన



బామ్ని(బి) గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న డీపీవో

నర్సాపూర్(జి),ఆగస్టు26(ఆంధ్రజ్యోతి):మండలంలోని బామ్ని(బి) గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)పోతకోటి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు, అంగన్‌వాడీ కేంద్రా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేప థ్యంలో గ్రామంలో పారిశుధ్యానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల బెడద తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల కారణంగా కలిగే ఇబ్బందులను, వ్యాధులను నివారించడానికి అన్ని ముం దు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ అధికారులకు, సిబ్బ ందికి విలువైన సూచనలు ఇచ్చారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల కు పౌష్టికాహారం అందించే విధానం, పరిశుభ్రతను డీపీవో పరిశీలించారు. వర్షాల వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. డీపీవో ఈ పర్యటన గ్రామ ప్రజల్లో పరిశుభ్రత పట్ల అవగాహనను పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం

● పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యావసతులు : ముథోల్ ఎమ్మెల్యే




బబుల్‌గాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసారూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): భైంసా మండలంలోని బబుల్‌గాం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పవార్‌రామారావు పటేల్ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమై విద్యావసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్‌లు అందించడంతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉంటాయన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుభాష్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, హెచ్‌వో సలీం, పంచాయతీ కార్యదర్శి, మండల ఎంపీపీ రజాక్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశావర్కర్, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వీడి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోండి

● ఉపాధి హామీ సిబ్బందిపై డీఆర్డీవో ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

ముథోల్,ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వీడి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని లేనియెడల చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ, ఐకేపీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి కావడం లేదని సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మండలంలోని గ్రామపంచా యతీల వారీగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్ల కు, ఐకేపీ సీసీలకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఫారమ్ ఫండ్, పశువుల షెడ్లు, ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, నాడెం కంపోస్టులు, ప్లాంటేషన్, అజోలా ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం తదితర వాటిని ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు క్షుణ్ణంగా వివరా లు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫీల్డ్‌అసిస్టెంట్ గ్రామంలో అవగాహన కల్పించి రైతులకు వాటి ఉపయోగం తెలియజేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐకేపీ సీసీలు, ఉపాధి సిబ్బంది సమన్వయంతో సంబంధిత పనులను టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఏపీవో శిరీష రెడ్డి, ఏపీఎం గురుచరణ్, సీసీలు సూర్యకాంత్, గోదావరి, వందేమాతరం, పోశెట్టి, టీఏలు భాస్కర్ రెడ్డి, యోగేష్, లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## వర్ష నష్టం అంచనాలు సిద్ధం చేయండి

● కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్‌చైన్‌గేట్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్‌బి, పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వేనిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలనిఆదేశించారు. ఈ నెల 29లోపు సర్వేపూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లావ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లాపంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారి రాజనర్సయ్య, విద్యుత్, ఆర్‌అండ్‌బి,పంచా యతీ, నీటి పారుదల ఇంజనీరింగ్‌అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలి




మాట్లాడుతున్న ఎస్పీ జానకి

నిర్మల్‌రూరల్,ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి):ట్రాఫిక్‌నియంత్రణపైప్రత్యేక దృష్టి సారించాలని జిల్లాఎస్పీజానకీ షర్మిల అన్నారు.జిల్లాకేం ద్రంలోని పోలీస్ ప్రధానకార్యాల యంలో మంగళ వారం నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఇళ్లల్లో దొంగతనాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టి మహిళలు, పిల్లలపై నేరాలు తగ్గించేందుకు కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, సైబర్ క్రైమ్‌పై అవ గాహన కార్యక్రమాలు నిర్వహించి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఇన్స్‌పెక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, సైలు, గోపీనాథ్, గోవ ర్ధన్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, రవీంద్ర నాయక్, సమ్మయ్య, సాయి కుమార్ గౌడ్, అన్ని పోలీస్ స్టేషన్‌లలోని ఎస్‌హెచ్‌వోలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చవితి వేడుకలకు సర్వం సిద్ధం

» వాడవాడలా ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్న మండపాలు
» ప్రతిష్టాపన కోసం మండపాలకు తరలిన బొజ్జ గణపయ్యలు



భైంసాలో తీసుకెళ్తున్న గణేష్ విగ్రహం

భైంసా, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పూజలందు ప్రథమ పూజలు అందుకునే వినాయకుని చవితి వేడుకలకు జిల్లాలోని గణేష్ మండలిలు సర్వం సిద్ధమయ్యాయి. బుధవారం నుంచి ప్రారంభమయ్యే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గాను ఘనమైన ఏర్పాట్లు చేపట్టాయి. పట్టణాలు, గ్రామాల్లో గణేష్ మండలీలు మండపాల నిర్మాణాలను జోరుగా చేపట్టాయి. ప్రత్యేక అలంకరణలతో, ఆకర్షణీయమైన రీతిలో మండపాలను సిద్ధం చేసాయి. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనతో పాటు రాత్రి వేళలో సభ్యులు బస చేసేందుకు గాను మండలిలు మండపాలను తీర్చిదిద్దారు. ఇదే క్రమంలో వర్షం కురిసిన పూజ సమయంలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు గాను ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండపంతో పాటు అక్కడి ప్రాంతాలన్నింటినీ విద్యుద్దీపాలతో శోభాయమానంగా ఆలంకరించారు. మండపాల ప్రవేశ మార్గాలు, ముందరి భాగాలను ఆకర్షణీయమైన రీతిలో వివిధ డిజైన్లలో సర్వంగ సుందరంగా ముస్తాబు చేస్తారు. రాత్రి వేళలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణ కోసం గాను ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగా సౌండ్ సిస్టమ్‌లను సమకూర్చుకున్నారు.ఇక కొన్ని ప్రాంతాల్లోని మండలీలు చవితి వేడుకల అరంభం నుంచి ముగింపు రోజు వరకు నిత్యం అన్నదాన కార్యక్రమాలను చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, నిజామాబాద్, కోరుట్ల, నాండేడ్, ఉమర్‌ఖేడ్ తదితర ప్రాంతాలలో కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలను గణేష్ మండలీలు మంగళవారం తమ తమ ప్రాంతాలకు తరలించుక వచ్చే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లాలోని ప్రధాన రోడ్లన్నీ వినాయక విగ్రహాల తరలింపుతో సందడిగా మారాయి. ఈ పర్యాయము గణేష్ మండలీలు అధికంగా భారీ పరిమాణాలతో నున్న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మక్కువ చూపారు. ఈ క్రమంలో ఎక్కడ చూసిన మండపాల వద్దకు భారీ పరిమాణాలతోనున్న విగ్రహాల తరలింపు కనిపించింది. జిల్లా వ్యాప్తంగా అంతటా వినాయక ఉత్సవాల సందడి నెలకొని ఉంది. ఆ బాల గోపాలం వినాయక చవితి వేడుకలను వైభవోపేతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు గాను అన్ని విధాలుగా సిద్ధమయ్యారు.

# కష్టపడి చదువుకుంటేే ఏ ఉద్యోగమైనా సాధించొచ్చు

● జిల్లా సివిల్ కోర్టు న్యాయాధికారి



మాట్లాడుతున్న నిర్మల్ న్యాయాధికారి రాధిక

మామడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కష్టపడి చదువుకుంటే ఏఉద్యోగమైనా సాధించవచ్చని జిల్లాన్యాయాధికారి రాధిక అన్నారు.మంగళవారం మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామంలో బాల్య వివాహాలు చేయొద్దనిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఏపనినైనా ఇష్టంగాచేస్తే ప్రతి ఒక్కరి స్థాయి పెరుగుతుందన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, న్యాయాధికారిని అవుతానని కలలో కూడా ఊహించలేదు. కష్టపడి చదువుకునే తపన నాలో ఉంది. కాబట్టి ఈ స్థాయికి వచ్చానని ఆమె పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, ప్రతీ విషయంలో ప్రణాళిక తయారు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మన జిల్లాలోని మహిళలు ఉన్నతాధికారులుగా ఉన్నారని,వారిని స్పూర్తిగా తీసుకొని మీరు చక్కగా చదువుకొని జిల్లాకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆడపిల్ల భారం కాదని అదృష్టమని భావించి పొన్కల్ గ్రామ ముఖ చిత్రాన్ని మార్చాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వైద్యాధికారి స్వాతి, సీడీపీవో నాగలక్ష్మి, రిటైర్డ్ ఉద్యోగులు ఎంసీ లింగన్న, హనుమంత్ రెడ్డి, గంగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ నర్సారెడ్డి, వీడీసీ, వీఈడీసీ చైర్మన్లు ఉమేష్ రెడ్డి, సు దర్శన్, గంగా రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, వీడీసీ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో వన మహోత్సవం

ముథోల్,ఆగస్టు26(ఆంధ్రజ్యోతి):నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య, నేతృత్వంలో కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈకార్యక్రమంలోఅధ్యాపకులు డాక్టర్ సంజీవ్ కుమార్, రాజు, అంబాదాస్, వనజ, యోగేష్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలపై సమీక్షా సమావేశం

ముథోల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోనిప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, వెల్ఫేర్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాల ప్రధానోపాధ్యాయులతో మంగళ వారం మండల విద్యాధికారి రమణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తొలిమె ట్టు (ఎఫ్ ఎల్ఎన్), అభ్యాసన మెరుగుదల కార్యక్రమం (ఎల్ఐపీ),యూడైస్, ఉపాధ్యా యుల విద్యా ర్థుల ముఖ హాజరు, అలాగే ఆధార్, అపార్ అపేషన్‌లపైసమగ్రంగా చర్చించారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, సీఆర్‌పీలు పాల్గొ న్నారు.

## విద్యార్థులు అభ్యాసన ఫలితాలు సాధించాలి

● ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వరంగల్ సత్యనారాయణ రెడ్డి

సోన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోన్ హరిజన వాడ ప్రాథమిక పాఠశాలను ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వరంగల్ సత్యనారాయణ రెడ్డి జిల్లా విద్యాధికారి రామారావుతో కలిసి సందర్శించారు. అక్కడ ప్రాథమిక తరగతులలో జరుగుతున్న తొలిమెట్టు కార్యక్రమాలను పరిశీలించారు. అభ్యసన ఫలితాల సంబంధిత ప్రశ్నలు విద్యార్థులను అడిగి వారి ప్రగతిని తెలుసుకున్నారు.అనంతరంప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వ హించి, పాఠశాలలో జరుగుతున్న విద్యా సం బంధిత కార్యక్రమాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత గూర్చి తెలుసుకున్నారు. విద్యార్థుల వివరాలు యూడైస్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ హాజరు, ఎఫ్ఏ పరీక్ష ఫలితాలు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్‌లు, యూనిఫాంల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత సోన్ భవిత కేంద్రాన్ని సందర్శించి, కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సహిత విద్యా సేవలను గూర్చి ఐఆర్‌పీ సంధ్యా రాణిని అడిగి తెలుసుకున్నారు. థెరపీ సేవ లు, ఆయాల గురించి వివరాలు అడిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోథ్‌లో గ్రామస్థులతో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

## గ్రంథాలయాల ఏర్పాటుకు చేయూతనివ్వాలి

● ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

బోథ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో కష్టపడి చదివి ఉద్యోగులుగా స్థిరపడిన వారు తమ వారసత్వంగా ఉన్న గ్రామ యువకులను సన్మార్గంలో నడిపించాలన్న దృక్పథంతో వారి కోసం గ్రంథాలయాల ఏర్పాటుకు సహకరించాలని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పురాతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వాలు గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేశాయని నియోజకవర్గ కేంద్రంలో గ్రంథాలయం అవసాన దశలో ఉండటం బాధాకరమన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేంద్ర, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.రాజు యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ నట్ల ఉమేష్, తదితరులున్నారు.

## ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దు

● కల్యాణలక్ష్మి చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్నందున ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో 73 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఇందులో డిప్యూటీ తహసీల్దార్ అమృతలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జీవన్‌రావు, ఆర్టీఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, మొహమ్మద్ ఇక్బాల్, లాజర్ రాజేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

● మాతృమూర్తికి కల్యాణలక్ష్మి చెక్కు



మాతృమూర్తికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఉట్నూర్:** అందరిలాగానే సామాన్యురాలిగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాతృమూర్తి వెడ్మ బీమ్‌బాయికి కుమారుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ మంగళవారం మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును అందించారు. కొడుకు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ రాక కోసం అందరితో కలిసి గంటసేపు వేచి ఉన్న బీంబాయి అప్పటి వరకు తనతో కూర్చున్న మహిళలకు ఆమె ఎవరో తెలియదు. కానీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే స్వయంగా ఈమె ఎవరో తెలుసా? మీకు అని ప్రజల మధ్య కూర్చున్న తల్లి గురించి అడుగుతు నా కన్న తల్లి. ఇటీవల మా చెల్లెలకు పెళ్లి కావడంతో కళ్యాణలక్ష్మి పతకం ద్వారా రూ.లక్ష 16 మంజూరు కావడంతో ఇక్కడికి వచ్చింది అంటూ ఎమ్మెల్యే ప్రజలకు పరిచయం చేయడంతో అందరు ఆశ్చర్యచికితులయ్యారు.

## డీసీసీబీ చైర్మన్ సుడిగాలి పర్యటన

భీంపూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ చైర్మన్ కామన్ అశోక్, నాయకులతో కలిసి మండలంలోని గిరిజన గ్రామాలైన బిల్సరి రాంపూర్, టెక్డి గూడ, అందర్ బంద్, నీం గూడ,రెంగన్ గూడా,ఖైర్ గూడా,రాజీవ్ నగర్,జల్ కోరి లలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్లు కోడిమెల దేవ రెడ్డి, జలగిరి మల్లేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, నాయకులు శ్రీధర్ రెడ్డి, కళ్యాం శ్రీనివాస్ రెడ్డి ,అను పటేల్, మతీన్ పటేల్, తన్వీర్ పటేల్, తదితరులున్నారు.

## 'కేసీఆర్ భిక్ష వల్లే డీసీసీబీ చైర్మన్ పదవి'

తలమడుగు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే అడ్డి బోజా రెడ్డికి డిసిసిబి పదవి వచ్చిందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిడి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మొట్టె కిరణ్ మాట్లాడుతూ తలమడుగు మండలంలోని దేవపూర్ గ్రామంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డీ బోజారెడ్డి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌పై అవాకులు చెవాకులుగా మాట్లాడం సరి కాదు అన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి భోజా రెడ్డికి లేదన్నారు.

## 'అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నిబంధలు'

ఆదిలాబాద్(సిరికొండ), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు బీజేపీ నాయకులు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ అన్నారు. మంగళవారం సిరికొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇందులో మాజి జడ్పీటీసీ కుంరం చంద్ర కళ రఘురావ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్, మాధవ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవాలి

తలమడుగు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడే ఆదుకోవాలని బాల వికాస ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి పనాల ప్రసున్ రెడ్డి కోరారు. వరద బాధితులకు బాలవికాస ఆపన్న హస్తం. కింద తలమడుగు మండలం గతవారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకి ఇళ్లల్లోకి నీళ్లు చేరిన వారికి తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాల ఆవరణలో బాల వికాస కేంద్ర సమన్వయకర్త ప్రసూన్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను సరఫరా చేశారు.

## ఇందిరమ్మ ఇంటిపై అవగాహన సదస్సు

నిర్మల్ రూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎంపీడీవో గజానన్ తెలిపారు. మండలంలోని న్యూ పోచంపాడ్‌లో గల రైతు వేదికలో రత్నాపూర్ కాండ్లి, భాగ్యనగర్, న్యూ పోచంపాడ్, కొండాపూర్, అక్కాపూర్, పంచాయతీ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతుపై వేధింపులు ఆపాలి : సీపీఎం

ఖానాపూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తర్లపాడ్ గ్రామానికి చెందిన పోడు రైతు బోసు భూమన్నపై అటవీ శాఖ అధికారులు వేధింపులు ఆపాలని సీపీఎం జిల్ల కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఖానాపూర్‌లోని తెలంగాణ చౌక్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు.

## 'రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి'

మామడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట నష్ట పరిహారం చెల్లించాలని మామడ మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ర్యాలీగా వెళ్లి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణ మాఫీని వెంటనే చేయాలని, అలాగే నూతన పెన్షన్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. కోండ్ర రాజారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఏలేటి చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, తదితరులున్నారు.

# స్వాగతమయ్యా... పార్వతీ తనయా!!

● వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం ● ముస్తాబైన మండపాలు ● విగ్రహాలకు తుదిరూపు ఇచ్చిన కళాకారులు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : విఘ్నాలను తొలిగించే గణనాథుడిని నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పండగ వినాయక చవితి ఉత్సవాలకు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో ఉత్సవాల నిర్వహణకు పేరుగాంచిన పట్టణంలో వేడుకలను అంగరంగ వైభవంగా జరిపేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. దాదాపు రెండు నెలల నుంచి కళాకారులు ఎంతో శ్రమకోర్చి వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను తయారు చేయగా... వాటికి తుది మెరుగులు దిద్దడంతో నిమగ్నమయ్యారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని భక్తి ప్రపత్తులతో జరిపేందుకు అవసరమైన వస్తు సామగ్రిని ఖరీదు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో పట్టణంలోని ప్రధాన వీధులు కిక్కిరిసి కనిపించాయి. అటు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు జరిపేందుకు మండపాలను సైతం సిద్ధం చేస్తున్నారు. విభిన్న ఆకృతుల్లో కళాకారులు రూపొందించిన గణనాతులను ప్రతిష్ఠించి... ఉత్సవాలను ప్రారంభించనున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు వినాయక చవితి సంబరాలను జరిపేందుకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపించింది. పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో ప్రతిష్ఠాపన కోసం విగ్రహాలకు కళాకారులు రంగులు వేసి సిద్ధం చేశారు. ఆయా గ్రామాలకు వినాయక విగ్రహాలను తరలించేందుకు యువత అన్ని ఏర్పాట్లను చేపట్టారు. పట్టణంలో విగ్రహాలు రూపుదిద్దుకున్న ప్రదేశాల నుంచి గ్రామాలకు విగ్రహాలను తరలించారు. మట్టి విగ్రహాలపై సైతం విస్తృతంగా అవగాహన కల్పించడంతో మట్టి విగ్రహాలను సైతం భారీ సంఖ్యలోనే ప్రతిష్ఠించనున్నారు.

● వినాయక... చదువులో ఉన్నతంగా ఎదగాలిక

**ఆదిలాబాద్ రూరల్:** వినాయక చవితిని పురస్కరించుకుని ఊరువాడా కోలాహలం నెలకొన్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు తామేమీ తక్కువ కాదుంటూ ఉత్సాహంగా వేడుకల్లో భాగస్వాములు అవుతున్నారు. అనుకుంటలోని మహాత్మ జ్యోతిబాపూలే, పాఠశాల విద్యార్థులు వినూత్నమైన ఆలోచనతో వినాయకుడికి రూపం ఇచ్చారు. స్కూల్ మైదానంలో వినాయకుడికి రూపం వచ్చేలా కూర్చుని అబ్బురపరిచారు.

# మహిళా హక్కులపై విస్తృత అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ శక్తి డీహెచ్‌ఈడబ్ల్యూ డబ్ల్యూసీడీ - ఎస్‌సీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో మహిళా సాధికారత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. చదువు ప్రాధాన్యతను వివరించి.. ఎటువంటి సమస్యలున్నా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళా సాధికారత, అభిప్రాయాన్ని వ్యక్తపరచుకునే హక్కు, సమాన అవకాశాలు పొందే హక్కు, భద్రతతో జీవించే హక్కులు, ప్రత్యేక చట్టాలు, ప్రభుత్వ పథకాలపై డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ యశోద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, డీహెచ్‌ఈడబ్ల్యూ సిబ్బంది కృష్ణవేణి, కోటేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ టౌన్:** జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయగా... శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా పాల్గొన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ కుమార్ పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక**

**ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా సాగింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఉదయం నుంచి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, కోశాధికారి పదవులకు నామినేషన్‌లను స్వీకరించగా... అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అ?జుల శ్రీనివాస్, అవునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కిరణ్, కోశాధికారిగా అవునూరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎ.నవీన్ కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా సంజయ్ వ్యవహరించారు. ఎన్నిక అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శిక్షణ కలెక్టర్ సలోని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులతో పాటు ముఖ్య అతిథులను, ఎన్నికల అధికారులను సత్కరించారు. ఈమేరకు శిక్షణ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటు పడాలని అన్నారు.

# రూ.ఆరు వేల పెన్షన్ హామీ ఏమైంది?

● దివ్యాంగుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ఇంద్రవెల్లి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వికలాంగుల రూ.6 వేల పెన్షన్ హామీ ఏమైందని, వికలాంగులను మోసం చేయడమే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా పింఛన్ ఎందుకు పెంచడంలేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రేమ్ రాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ రూ. ఆరు వేలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యవంశీ దేవిదాస్, మండల అధ్యక్షులు సంతోష్, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి శీను మాదిగ, మండల అధ్యక్షుడు అందారే బాలాజీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

**బోథ్:** ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బస్టాండ్ లో ఈ విషయమై అంబేద్కర్ విగ్రహానికి వికలాంగులతో కలిసి వినతిపత్రం అందించారు. సమితి అధ్యక్షుడు జక్కుల నారాయణ, కైపెల్లి శంకర్, చిత్రు, బిఆర్ఎస్ యువ నాయకులు రవి వికలాంగులు పాల్గొన్నారు.

# రోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలి



మన్నాపూర్‌లో డ్రై డే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆదిలాబాద్(నార్నూర్), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వర్షాల కాలం నేపథ్యంలో ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగాలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని నార్నూర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు రాంబాబు, జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడిహత్నూర్, మన్నాపూర్, చోర్ గావ్, బేతల్‌గూడ తదితర గ్రామాల వద్ద డ్రై డే సందర్భంగా వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు ఆరోగ్యంపై సలహాలు సూచనలు ఇచ్చారు. రోగాలు బారిన పడిన వారికి వైద్య చికిత్సలు చేసి మందులు అందించారు. జ్వరం సర్వే, లార్వా నిరోధక ఆపరేషన్, టెలి మనస్ కాల్స్, టీబీ రోగస్తులకు మందులు సంబంధిత అంశాలపై అప్రమత్తం ఉన్నట్లుగా తెలిపారు. వారి వెంట హెచ్‌ఈఓ తులసీదాస్, పీహెచ్‌ఎన్ సుశీల, హెల్త్ సూపర్‌వైజర్ చవాన్ చరణ్ దాస్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త, తదితరులు ఉన్నారు.

**ఆదిలాబాద్ రూరల్:** అంకోలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని మామిడిగూడ సబ్ సెంటర్ పరిధిలోని వన్వాట్ గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించినట్లు హెల్త్ సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్ తెలిపారు, గ్రామంలో ఇంటింటికి తిరిగి నిల్వనీటిని పార బోయించడం జరిగిందన్నారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్‌సింగ్ పవర్, అంగన్‌వాడీ టీచర్ సమీమా, ఆశా సుమిత్ర పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపర్చాలి : ఎమ్మెల్యే

భైంసా, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు గాను మౌలిక వసతులు అన్నింటినీ పూర్తి స్థాయిలో మెరుగపర్చాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ భైంసా ఏరియా ఆసుపత్రి నిర్వాహణ అధికారులకు సూచించారు. మంగళవారం ఆసుపత్రిలో డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యలు, అవసరమైన వసతులు, సౌకర్యాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో రోగులకు చికిత్సలు అందించేందుకు గాను అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సామాగ్రి అంశాలపై చర్చించారు. ఇందులో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. కాశీనాథ్, వైద్యాధికారుల బృందం పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ స్టేట్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసిన భూ బాధిత రైతులు

లక్ష్మణచాంద, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యూ కంజర్, పొట్టపల్లి(కే), పొట్టపల్లి(బి) గ్రామాలకు చెందిన 611 మంది రైతులు పబ్లిక్ గ్రీవెన్స్ స్టేట్ చైర్మన్ వీజీ చిన్నారెడ్డిని మంగళవారం కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. తమకు సంబంధించిన పట్టా భూములు ధరణి సాఫ్ట్‌వేర్‌లో అసైన్డ్ భూములుగా తప్పుగా నమోదయ్యాయని వారు తమ సమస్యను వివరించారు. దీని వలన క్రయవిక్రయాలు జరగక, మాడ్ గేజ్ రుణాలు రాక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్ వెళ్లి డిప్యూటీ చైర్మన్ వీజీ చిన్నారెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఇందులో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నాయకులు కాలగిరి గంగారెడ్డి, కంకెట రాజేశ్వర్, రమేష్, తదితరులున్నారు.

## అభ్యాసన సామర్థ్యాలు పెంచాలి

సోన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని కల్పిస్తూ వారి అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాధికారి తోడిశెట్టి పర మేశ్వర్ అన్నారు. కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి విద్యారంగ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అభ్యాసన ఫలితాలను సాధించడానికి, పలు అంశాలపై సూచనలను చేశారు.

## చెరువులో పడి ఒకరి మృతి

కుంటాల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన పొన్నవేని భోజన్న అనే పశువుల కాపరి సోమవారం చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. భోజన్న ప్రతిరోజు మాదిరిగానే సోమవారం పశువులు మేపేందుకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఇంటికి రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుంటాల పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం గ్రామం పక్కన గల చెరువులో భోజన్న మృతదేహం నీటిలో కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సాయంతో భోజన్న మృతదేహాన్ని బటయకు తీశారు. అనంతరం భైంసా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై అశోక్ తెలిపారు.

## 4న మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా రెండవ మహాసభ

ఖానాపూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 4వ తేదీన ఖానాపూర్‌లో మధ్యాహ్న భోజన యూనియన్(సీఐటీయూ) జిల్లా రెండవ మహాసభ నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ తెలిపారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం నిర్వహించిన మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా స్థాయి సమావేశంలో సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ మండల అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి విజయ, ఉపాధ్యక్షులు భాను, మంజుల, మంగ, తస్లీమా, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతి ద్వారా అధిక దిగుబడి

సోన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెదజల్లటం ద్వారా వేసే వరి పంట పొలాల గురించి మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ మంగళవారం మాట్లాడారు. వెదజల్లే పద్ధతి ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఉమా, రైతులు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

**తానూర్:** మండలంలోని బోంద్రడ్, దౌలతాబాద్ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న సోయా, చిక్కుడు పంటలను ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆకుల దినేష్, ఎస్ఆర్ఎఫ్ తాండ్ర రాకేష్, రైతులు పాల్గొన్నారు.



మట్టితో తయారు చేసిన గణనాథులు

## అనుముతులు.. తప్పనిసరి

(5వ పేజీ తరువాయి...)

యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొంటున్నారు. ప్రతి గణేష్ మండపానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచిస్తున్నారు. మండపాల వద్ద రెండు సౌండ్ బాక్సు లు, మైక్ సెట్లను ఏర్పాటు చేసుకునేందుకు డీఎస్పీ అనుమ తి తప్పనిసరిగా ఉండాలని పేర్కొంటున్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచిస్తున్నారు. అయితే డీజేలకు షరతులతో కూడిన అనుమతులు ఇవ్వాలని పలు మండపాల నిర్వాహకులు కోరుతున్నారు.

**గట్టి బందోబస్తు**

జిల్లాలోని గణేష్ మండపాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించనున్నారు. గణేష్ మండపాలను జియోట్యాగింగ్ చేస్తు ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు పికెటింగ్ చేపట్టనున్నారు. సాధ్యమైనంత వరకు మట్టి గణేష్‌లనే ప్రతిష్ఠించాలని సూచిస్తున్నారు. సమస్యాత్మక గణేష్ మండపాలను గుర్తిస్తూ నిర్వాహకులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నారు. 300 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాతో నిరంతరంగా పర్యవేక్షణ చేయనున్నారు. గణేష్ మండపాలను ప్రత్యేక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తూ పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మండపాల నిర్వాహకులు ప్రత్యేక వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు.

## భర్తను కడతేర్చిన భార్య

● వివరాలు వెల్లడించిన నిర్మల్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా

సోన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన సంఘటన నిర్మల్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. భర్తను ప్రియుడితో కలిసి హత్య చేసిన సంఘటన నిర్మల్ జిల్లా సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను కడతేర్చిన భార్యను అరెస్ట్ చేసినట్లు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన తిరునగరి నాగలక్ష్మికి 30ఏళ్ల క్రితం హరిచరణ్‌తో వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన అంకం మహేష్‌తో నాగలక్ష్మీ వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం భర్తకు తెలియడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్త హరిచరణ్‌ను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ఈనెల 22న అర్ధరాత్రి 3:30 గంటల సమయంలో నాగలక్ష్మీ, ఆమె ప్రియుడైన మహేష్‌తో కలిసి హరిచరణ్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. భర్త రాత్రి పడుకున్నాక గొంతుని టవల్‌తో చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. బంధువులకు ఫిట్స్ వచ్చాయని, బాత్రూంలో కాలు జారిపడి మృతి చెందాడని చిత్రీకరించారు. ఈ ఘటనపై ఫిర్యాదు రావడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు భార్య నాగలక్ష్మీ, ప్రియుడు మహేష్‌ను అరెస్టు చూసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. హరిచరణ్ మరణాన్ని తప్పుదోవ పట్టించిన ఆర్‌ఎంపీ వైద్యుడు రమేష్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ఉట్నూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజులమడుగు గ్రామానికి చెందిన గిరిజనుడు కొడప లక్ష్మణ్ అడవి పంది దాడిలో మృతి చెందడతో అటవి శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో మంజూరైన రూ.10 లక్షల చెక్కును ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అందించారు. గత నెలలో ఉట్నూర్ వారసంతకు వచ్చిన భార్యభర్తలు తిరిగి గ్రామానికి వెళ్తుండగా అడవి ప్రాంతంలో అడవి పంది దాడి చేయడంతో లక్ష్మణ్ మృతి చెందాడు. కవల్ టైగర్‌జోన్ ఆధ్వర్యంలోని బీర్సాయిపేట ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఈర్ల అరుణ ఆధ్వర్యంలో మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్‌భార్యలక్ష్మి బాయికి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ సీతారాం, ఫారెస్టు బీట్ ఆఫీసర్లు కొసేరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో రక్తపింజర కలకలం



గాయాలతో రక్త పింజరం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో రక్తపింజర పాము సంచరించడం కలకలం రేపింది. మంగళవారం పట్టణంలోని స్టేడియం వెనుకాల ఉన్న కుమ్మరివాడ కాలనీలో పెద్ద వాటర్ ట్యాంక్ దగ్గర పాము దర్శనమిచ్చింది. ఆరడగుల పొడవుతో ఉన్న రక్త పింజరం రోడ్డుమీద పాకుతుండగా అటుగా వెళ్లే స్థానికులు చూసి ఒక్కసారిగా భయందోళనకు గురయ్యారు. అదే క్రమంలో పామును కట్టెలతో కొట్టి గాయపరచగా... ఓ వ్యక్తి దానిని చేతిలోకి తీసుకుని విన్యాసాలు చేశాడు. రక్త పింజరం కరిస్తే ప్రాణాలకు ప్రమాదమని స్థానికులు హెచ్చరించారు. ఆ తర్వాత కొద్దిసేపటికి పామును చంపేసి... కట్టేల్లో కాల్చేశారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పట్టుకున్న పామును అటవీ ప్రాంతంలో వదలకుండా చంపేసి కాల్చడం విమర్శలకు తావిచ్చింది.

## 'ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి'

బోథ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గత నెల 3న మండలంలోని పిప్పలదారి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు సిలిండర్ లీకైన సంఘటనలో కాలిపోవడం జరిగిందని ప్రమాదానికని గురైన వారిని ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాజు గోండు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పందెం శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై స్థానిక ఎస్సైకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనలో దాదాపు 60 శాతానికి పైగా కారిపోవడం జరిగిందని, బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఎస్సైని కోరారు. సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రాజు, గోండు సేవ సమితి డివిజన్ అధ్యక్షుడు ధ్రువ విశ్వేశ్వరరావు, తుడసమ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యం అందక లేగదూడ మృతి

బోథ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో సరైన వైద్యం అందకపోవడంతో అప్పుడే జన్మించిన లేగదూడ మృత్యువాత పడిన సంఘటన సోనాలలో చోటుచేసుకుంది. గేదె ప్రసవించే సమయానికి తాను ఆసుపత్రికి తీసుకు వచ్చానని గేదె యజమాని యోగేశ్వర్ పేర్కొన్నారు. అయితే సరైన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గేదెకు వైద్యం అందక పుట్టిన లేగదూడ మృతి చెందినట్లు వాపోయారు. మండల కేంద్రంలో పశువైద్యం పరిస్థితి ఇలా ఉంటే గ్రామాలలో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఆస్పత్రిలో వైద్యుడిని నియమించి పశువైద్యం అందేవిధంగా చూడాలని కోరారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కుంటాల/సోన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూ రంగా ఉండాలని టీజీఏఎస్ సోల్జర్ అండ్ స్పెషల్ ట్రైనర్ వాడేకర్ లక్ష్మణ్ అ న్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కల్లూరు హైస్కూల్ ప్రభుత్వ పాఠశా ల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, ప్రస్తుతం సమాజంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరముందని, అందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసికట్టుగా పోరాడాలని సోన్ మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. తెలం గాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమం లో భాగంగా జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో ఆయన మాదక ద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలు, నష్టాలను వివరించే పోస్టర్లను విడుదల చేశారు.



మట్టి గణపతి విగ్రహాన్ని కలెక్టర్‌కు అందజేస్తున్న దృశ్యం



సోనాలలో విద్యార్థులు తయారుచేసిన విగ్రహాలు

# మట్టి విగ్రహం.. పర్యావరణ హితం

ఇచ్చోడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మట్టి విగ్రహమే పర్యావరణానికి మేలకు అధికారులు, నాయకులు పేర్కొంటున్నారు. వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా విత్తన గణపతిని కలెక్టర్ రాజార్షి షాకు ముక్రా(కె) మాజీ సర్పంచి గాడ్గె మీనాక్షి మంగళవారం అందజేశారు. గ్రామంలో ప్రతీ ఏటా విత్తన గణపతులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఆమె వెంట మాజీ ఎంపీటీసీ గాడ్గె సుభాష్ పాల్గొన్నారు.

**ఆదిలాబాద్‌టౌన్:** పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మౌనిష్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానిక టీచర్స్ కాలనీ, అంబేద్కర్ చౌక్‌లో మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, మాధవ్, సురేందర్ రెడ్డి, ఆశన్నయాదవ్ పాల్గొన్నారు.

**నేరడిగొండ:** మండలంలోని బుగ్గారం(బి)లోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తుగా వినాయక చవితి పండుగను జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు రాథోడ్ సునీత మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు.

**బోథ్:** మట్టి విగ్రహాలే ఎంతో మంచివని, వాటిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వివేకానంద పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మట్టి వినాయకుని విగ్రహాలను తయారు చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను పూజించాలని వేదం నాగభూషణం పాఠశాల విద్యార్థులు సంతోష్, కిషోర్ కుమారులు కోరారు. మంగళవారం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు మట్టితో తయారు చేసిన విగ్రహాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వినాయకుని విగ్రహాలను ప్రదర్శించారు.



వినాయకుని ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మౌనిష్‌రెడ్డి



శిథిలావస్థకు చేరుకున్న దేగామా పాఠశాల భవనం ఇదే..



ఆరు బయట కూర్చోని విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు

# శిథిలావస్థలో పాఠశాల భవనం

- భయం గుప్పెట్లో దేగామా విద్యార్థులు
- ఒకే గదిలో ఐదు తరగతుల నిర్వహణ
- పట్టించుకోని పాలకులు

తలమడుగు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు ఆదివాసుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు పాఠశాల భవనాలు సక్రమంగా లేకపోవడంతో ఏ క్షణంలో కూలుతుందోన భయం గుప్పెట్లో విద్యను కొనసాగిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని దేగామా మండల పరిషత్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకొని ఏ క్షణాన కూలుతుందని విద్యార్థులు భయం గుప్పెట్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాల భవనం 40 ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. పక్కనే మరో భవనం ఉండడంతో ఒకే భవనంలో ఐదు తరగతులను నిర్వహిస్తూ ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతూ విద్యార్థులకు విద్య బోధనాలను ఉపాధ్యాయులు అందిస్తున్నారు. ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులు మధ్యాహ్న భోజన సామగ్రి పాఠశాల వస్తువులు ఇతర సామగ్రి టేబులు ఉండడంతో ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో దాదాపు 40మంది విద్యార్థులు విద్యా బోధనాలు కొనసాగిస్తున్నారు. రూమ్‌లో స్థలం సరిపోకపోవడంతో చెట్ల కింద ఆరుబయట కూర్చోబెట్టి విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలకు ప్రహరీ గోడ సైతం పగులు తేలిందని కూల్చే దశకు చేరుకుందని విద్యార్థులు తెలిపారు. దేగామా పాఠశాల కు నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడంలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా పాఠశాలలో ఇటీవలా చేపట్టిన మన ఊరు మనబడి ప్రణాళిక పనుల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పాఠశాల ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్లు పగిలిపోయాయి. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటి నుంచి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇకనైనా అధికారుల స్పందించి దేగమ్మ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేసి ఆదివాసి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాల గోడకు తేలిన పగుళ్లు

### నూతన భవనం మంజూరు చేయాలని కోరాం..

● మేస్రం త్రియంబక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని ఉన్నతాధికారుల కు నివేదిక పంపించాం. ఇటీవల మండలానికి వచ్చిన కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు నూతన భవనానికి సంబంధించిన వివరాలు సేకరించారు. త్వరగా పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావాలని కోరారు.

# నత్తనడకన మరుగుదొడ్ల మరమ్మతు పనులు

- ఒకే మార్గం మీదుగా బస్టాండ్ లోకి బస్సుల రాకపోకలు
- బస్టాండ్ లోపలి నుంచి ప్రధాన రోడ్డు వరకు నిలిచిపోతున్న బస్సులు
- బస్సులతో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు



బస్సు ఆగడంతో నిలిచిపోయిన ఆటోలు, ఇతర వాహనాలు



బస్టాండ్ లోపల ఇలా..

భైంసా, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ కేంద్రమైన భైంసాలోని బస్టాండ్‌లో మరుగుదొడ్ల మరమ్మతు పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో బస్సుల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతోంది. మరమ్మతుల కారణంగా బస్టాండ్ నుంచి బస్సులు బయటికి వెళ్లే మార్గం మూసేశారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలు ఒకే మార్గం మీదుగా కొనసాగుతుండటంతో సమస్యలు అధికమయ్యాయి, భైంసా బస్సు డిపో బస్సులతో పాటు నిజామాబాద్, నిర్మల్, బోకర్, నాందేడ్ తదితర డిపోలకు చెందిన 110 బస్సులు ఇక్కడి బస్టాండ్ నుంచి రాకపోకలు జరుగుతాయి. నిత్యం 18 వేలకు పైగా ప్రయాణీకులు సంబంధిత బస్సుల ద్వారా రాకపోకలు చేపడుతుంటారు. ఇంతటి ప్రాధాన్యత గల బస్టాండ్‌లో దెబ్బతిన్న మరుగుదొడ్ల, సెప్టిక్ ట్యాంక్ పునర్నిర్మాణం, మరమ్మతు పనులు నత్తకే నడక నేర్పే రీతిలో వారం రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. పనులు పూర్తవ్వడానికి మరో ఐదు రోజులకు మించి సమయం పట్టే పరిస్థితు లు నెలకొన్నాయి. ఈ క్రమంలో బస్టాండ్‌తో పాటు ప్రధాన రోడ్డు మార్గంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. బస్టాండ్ నుంచి అధిక మొత్తంలో బస్సుల రాకపోకలు కొనసాగుతున్న నేపథ్యంలో ఒకే మార్గం మీదుగా వాటి రాకపోకలకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయి. బస్టాండ్ లోపలి భాగంలో బస్సులు నిండుకపోయి ప్రధాన రోడ్డు మార్గం వరకు నిలిచిపోతున్నాయి. ఇక లోపలి నుంచి ప్రధాన రోడ్డు వైపు వస్తున్న బస్సులు నిలిచిపోయిన ఇతర వాహనాల మూలంగా బయటకు వెళ్లడానికి సమస్యలు ఏర్పడుతున్నాయి. బస్టాండ్ లోపలికి, బయటకు వెళ్లే బస్సులతో ప్రధాన రోడ్డు మార్గం అంతా నిండుకపోయి ఐదు రోజులుగా ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యాయి. ఒక్కోసారి బస్టాండ్ ఎదుటి ప్రధాన రోడ్డు మార్గం వాహనాలతో నిండుకపోయి రాకపోకలకు ఆటంకాలు పెరిగి రాస్తారోకో పరిస్థితులను తలపిస్తున్నాయి. బస్టాండ్ లోపలికి వెళ్లే బస్సులు ప్రధాన రోడ్డుపై నిలిచిపోతుండటంతో ప్రయాణీకులంతా అక్కడే దిగిపోయి వెళ్లిపోతుండటంతో అదనపు సమస్యలు నెలకొంటున్నాయి. ఆర్‌టీసీ ఉన్నత అధికార యంత్రాంగం సంబంధిత విషయంలో స్పందించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, అప్పటి వరకు ట్రాఫిక్ సమస్యల ఏర్పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అటవీ భూమిలో మొరం తవ్వుతున్న జేసీబీ సీజ్



సీజ్ చేసిన వాహనంతో అటవీశాఖ అధికారులు

ఇచ్చోడ, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): అటవీ భూమిలో అక్రమంగా మొరం తవ్వుతున్న జేసీబీ వాహనాన్ని అటవీశాఖ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. నేరడిగొండ మండలంలోని కుప్టి అటవీ భూములలో జేసీబీతో మొరం తవ్వి విక్రయిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు అధికారులు ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతుండడంతో జేసీబీని సీజ్ చేసి ఇచ్చోడ అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. జేసీబీ అపరేటర్‌పై కేసు నమోదు చేశామన్నారు. అటవీ భూముల్లో అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదని అటవీశాఖ డిప్యూటీ రెంజ్ అధికారి ఇబ్రహీం షరీఫ్, ఎఫ్‌బీఓ నౌశిలాల్ తెలిపారు.



వినాయకుడి విగ్రహానికి వివిధ పత్రాలతో పూజలు చేసిన దృశ్యం

## వినాయక పూజాపత్రాల్లో
# ఔషధ గుణాలు

భైంసా, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): పూజలందు ప్రథమపూజలు అందుకునే వినాయక పూజలకు ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ సందర్భంగా పూజల కోసం వినియోగించే వివిధ పత్రాలన్నీ ఔషధ గుణాలున్నాయి. గణేషుడిని మొత్తం 21 రకాల పత్రాలతో పూజలు నిర్వహిస్తారు. వినాయక చవితి రెండు, మూ డు రోజుల ముందు నుంచే పత్రాల సేకరణకు భక్తులు చర్యలు చేపడుతుంటారు. వినాయక చవితి వేడుకల్లో వినియోగించే పత్రాల పేర్లు అం దులోని ఔషధ గుణాలు ఇలా ఉన్నాయి.

**గరిక :** ఎత్తుగా పెరిగే గడ్డిని గరిక అంటారు. అష్టోత్తర శతనామాలతో విఘ్నేశ్వర పూజచేసే మరుసటి రోజు ఆ గరిక మొదళ్లను తుంచి వాటిని వేంచి పిల్లలకు తినిపిస్తే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

**జిల్లేడు :** జిల్లేడును అర్కపత్రం అని కూడా అన్నారు. 41 రోజులు తెల్ల జిల్లేడుతో పూజలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయి. జిల్లేడు పాము, తేలు విషాలను హరిస్తుంది.

**మాచి పత్రం:** దీని కషాయం దద్దుర్లు తగ్గిస్తుంది. అంతే కాకుండా తల నొప్పులు, వాతం తగ్గిస్తుంది.

**బృహతీ పత్రం :** దీనిని వాకుడాకు అంటారు. ఒక రకమైన ముళ్ల చెట్టు శ్లేష్మం, క్షయం, ఉబ్బసపు దగ్గు తగ్గిస్తుంది.

**బిల్వ పత్రం :** దీన్ని మారేడు, బిలిబిత్తిరి అనే పేర్లతో పిలుస్తారు. బిల్వ పత్రం త్రిదళం శివునికి ప్రీతి పాత్రమైంది. దీని పండ్ల గుజ్జు బంక విరోచనాలను తగ్గిస్తుంది.

**దుద్దూర పత్రం :** దీనిని ఉ మ్మెత్త ఆకు అంటారు. నల్ల ఉమ్మెత్త చాలా శ్రేష్టమైంది. వీటి ఆకులకు ఆముదం రాసి దీపపు సెగ చూపి వెచ్చదనంతో గడ్డలపై రుద్దితే అందులోని చీము కారి పోతుంది. లైంగిక పరమైన వ్యాధులకు పనిచేస్తుంది.

**బదిరీ పత్రం:** దీనికి రేగి ఆకు అంటారు. జీర్ణ కోశ వ్యాధులకు ఉపయోగపడుతుంది. రక్త దోషాలను హరిస్తుంది.

**అపామార్గ పత్రం :** దీనిని ఉత్తరేణి అంటారు.పంటి జబ్బులకు మంచి మందుగా పనిచేస్తుంది.

**చూత పత్రం :** దీన్ని మామిడాకు అంటాం. మేహ కారపు మంటలను, రక్త అతిసారం తొలగిస్తుంది.

**కర వీర పత్రం :** గన్నేరు ఆకు అంటారు. కంతులను కరిగిస్తుంది. జంతు విషాలను విరగ్గొడుతుంది.

**విష్ణు క్రాంత :** ఇది ఒక రకమైన గడ్డి నేలపై పాకుతూ విస్తారంగా పెరుగుతుంది. కాషాయం పైత్య జ్వరాలకు, రొమ్ము పిడెశం, దగ్గు, ఉబ్బసం తగ్గుతుంది.

**దాడిమీ పత్రం :** దీన్ని దానిమ్మ ఆకు అంటారు. నీళ్ల విరోచనాలు, నోటిపూత, జీర్ణకోశ వ్యాధుల్లో ఉపయోగిస్తారు.

**దేవదారు పత్రం :** వీటి ఆకులతో కాచిన తైలం కళ్లకు చలువ చేస్తుంది. మరువక పత్రం: మరువం అంటారు. జీర్ణ శక్తిని పెంపొందించి ఆకలిని పుట్టిస్తుంది. జుట్టు రాలనీయదు.

**సింధూర పత్రం :** వావిలాకు అటారు. కషాయం జ్వరాలకు, కీళ్ల నొప్పులకు ఉపయోగిస్తారు.

**జాజి ఆకులు:** వాతం, పైత్యం, నోటిపూత, చర్మరోగాలకు వాడుతారు.

**గండకీ పత్రం :** కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లోనే దొరుకుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.

**శమీపత్రం :** దీనినే జమ్మి ఆకు అంటారు. కఫాన్ని హరిస్తుంది. కుష్టు వ్యాధి నివారణకు ఉపయోగ పడుతుంది.

**అశ్వత్థ పత్రం :** దీనిని రావి ఆకు అంటారు. జ్వరాలకు, నోటి పూతకు, ఆస్తమాలకు ఉపయోగిస్తారు.

**అర్జున పత్రం :** దీన్ని మద్ది ఆకు అంటారు. మలాశయ దోషాలకు మందుగా ఉపకరిస్తుంది.



# సామాన్యుడికి కూరగాయాలు

- పండుగ పూట పెరిగిన ధరలు
- బెంబేలెత్తుతున్న ప్రజలు

ఉట్నూర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): 'ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు' అని సినీ గేయ రచయిత రాసినట్టుగానే సామాన్య ప్రజలకు అందనంత దూరంగా ధరలు మండిపోతున్నాయి. పండుగ పూట నిత్యావసర సరుకుల ధరలకు మండిపోతుండడంతో సామాన్య ప్రజలపై భారం పడుతోంది. రెక్కాడితే గాని డొక్కనిండని శ్రమ జీవుల పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయి. వర్షాకాలం కావడంతో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు మాత్రం కాసులు కురుస్తుండ గా వ్యాపారుల సైతం కూరగాయల ధరలు మరింత పెంచి విక్రయిస్తున్నారు. ఉట్నూర్ ఏజెన్సీలోని సోమవారం నుంచి ఆదివారం వరకు ఏదో ఒక గ్రామంలో నాటి నుంచి నేటి వరకు వారసంతలు జరుగుతూ వస్తున్నాయి. ఆదివారం ఉట్నూర్, సోమవారం ఇంద్రవెల్లి, మం గళవారం సాంపూర్, బుధవారం నార్నూర్,దంతనపల్లి, ముత్తునూర్, గురువారం జైనర్, ఉట్నూర్ మిని అంగడి, శుక్రవారం లింగోజీతండా ఎక్స్ రోడ్డు శనివారం హస్నాపూర్‌లలో వారసంతలు జరుగుతున్నాయి.

### కూరగాయల ధరలు ఇలా..

టమాట కిలో రూ.50, పచ్చిమిర్చి రూ.80, చిక్కుడు కాయ రూ.60, గోరు చిక్కుడు కాయ రూ.60, బీరకాయ రూ.80, అలచ్చేంత రూ.60, బెండకాయలు రూ.60, గోబి పువ్వు రూ.80, గోబి ఆకు రూ.80లతోపాటు ఆకుకూరల ధరలు సైతం పెరిపోయాయి.





వారసంతలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు







తర్నం వద్ద తనిఖీ చేస్తున్న ఆర్డీవో స్రవంతి

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : ఆర్డీవో

జైనథ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): బోరజ్ మండల పరిధిలోని కౌట, సాంగ్వి, పెండల్‌వాడ, తదితర గ్రామాలలో పెన్‌గంగా నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ ఆర్‌డీవో స్రవంతి అన్నారు. మంగళవారం జైనథ్ ఉమ్మడి మండలంలోని తరోడ(బి) గ్రామం వాగులో ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా ఇందిరమ్మ ఇళ్లు ప్రైవేట్ ప్రైవేట్ వాటికి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. బోరజ్ మండల తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలే శ్రేయస్కరం

● మట్టి విగ్రహాల పంపిణీలో కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ ముఖ్యఅతిథిగా కోరుతూ బంక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టీటీడీసీలో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా కలెక్టర్ రాజర్షిషా హాజరై.. మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన అనంతరం వాటి ప్రాధాన్యతను తెలియచేసేలా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కాలుష్య నియంత్రణ మండలి సమన్వయంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 2వేల విగ్రహాలను ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు, వెయ్యి విగ్రహాలను మెప్మా ఆర్పీలకు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా పర్యావరణాన్ని రక్షించేందుకు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు దోహదపడుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవీందర్, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, సంక్షేమ సిబ్బంది, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా





కబీర్‌దాస్‌ను సన్మానిస్తున్న అధికారులు, ప్రిన్సిపాల్

## దివ్యాంగులకు వరం.. 'వికాసం'

ఉట్నూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వికాసం ఆశ్రమ పాఠశాల దివ్యాంగులకు వరం లాంటిదని అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, బ్యాడ్మింటన్ కోచ్ ఆర్.కబీర్‌దాస్ అన్నారు. మంగళవారం వికాసం ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. దివ్యాంగులైన విద్యార్థులకు క్రీడల్లోమంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తే క్రీడాకారులుగా రాణిస్తారని అన్నారు. అందుకు మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన దీప్తి జీవనమే నిదర్శనం అన్నారు. వికాసం విద్యార్థులకు క్రీడ పాఠశాల కోచ్‌లతో శిక్షణ ఇపిక్షొంచాలన్నారు. వికాసం పాఠశాల విద్యార్థులకు తనవంతుగా సహాయ సహాకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా కబీర్‌దాస్‌ను జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ప్రిన్సిపాల్ రాథోడ్ వికాస్, డీవైఎస్‌వో జక్కుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ జలపతి, ఆర్చరీ శిక్షకులు అశోక్, విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు, విద్యార్థులు

## స్వదేశీ వస్తువులకే ప్రాధాన్యత ఇవ్వాలి

● స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంతీయ ప్రముఖ్

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువులకే ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే ప్రోత్సాహం ఇస్తూ.. దేశ అభివృద్ధిలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంతీయ ప్రముఖ్ రాహుల్ కుమార్ అన్నారు. స్వదేశీ పెరుగుతున్నటువంటి ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాని మోదీ పిలుపు మేరకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో తయారయ్యే వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భారతీయులకు ఉపాధి కలగడంతో పాటు.. దేశ అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. విదేశీ ఆధారిత ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లలో ఎక్కువగా షాపింగ్ చేయకుండా స్థానిక వ్యాపారస్తులను ప్రోత్సహించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఇచ్చిన పిలుపులో భాగంగా.. విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నట్లు వెల్లడించారు.



పొలంబాట పనులను ప్రారంభిస్తున్న ఆత్మ చైర్మన్

## రైతుల కోసం పొలంబాట ఏర్పాటు

బోథ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని, అందులో భాగంగానే వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా తమతమ పొలాలకు వెళ్లేందుకు గాను పొలంబాటలను నిర్మించడం జరుగుతుందని ఆత్మ చైర్మన్ జి.రాజు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్ర సమీపంలోని డి.నారాయణ రెడ్డి చేను నుంచి సింగం పూజరెడ్డి చేను వరకు మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించారు. అంతేగాక రావుల భూమారెడ్డి చేను నుంచి కస్తూరి గుండయ్య చేను వరకు మంజూరైన పనులను సహితం భూమిపూజ చేసి ప్రారంభించారు. రైతులు సహకరించాలని కోరారు. ఎంపీడీవో రమేష్, గ్రామ కార్యదర్శి అంజయ్య, వర్క్స్ ఇన్‌స్ట్రక్టర్ ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

## అనుమతులు.. తప్పనిసరి

స్వాగతమయ్యా.. పార్వతీ తనయా!!



● జిల్లాకేంద్రంలో మండపానికి తరలిస్తున్న గణేష్ విగ్రహం



● జిల్లా కేంద్రంలో గణేష్ మండపం వద్ద నిర్వాహకులు

- జిల్లాలో 1,200 వినాయక విగ్రహాల ఏర్పాటు
- వినాయక మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఫ్రీ
- డీజేలకు పర్మిషన్ లేదంటూ హెచ్చరికలు
- జియో ట్యాగింగ్‌తో పోలీసుల నిరంతర పర్యవేక్షణ
- ఈ యేడు గణేష్ ఉత్సవాలపై ప్రత్యేక నిఘా

ఆదిలాబాద్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలకు ఆన్‌లైన్ అనుమతులు తప్పనిసరి అంటూ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో బుధవారం వినాయక చవితి పండుగను జరుపుకునేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వాహకులు వినాయక మండపాలను ముస్తాబు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ యేడు వెయ్యి నుంచి 1,200 వరకు గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నా రు. ఇందులో 700 పైగా గణేష్ విగ్రహాలను ఆదిలాబాద్ పట్టణంలోనే ప్రతిష్ఠించనున్నారు. మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని అధికారులు, పలువురు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే ఏ రోజుకు సంబంధించిన దరఖాస్తులు అదేరోజు పరిశీలించిన వెంటనే పోలీసులు అనుమతులను మంజూరు చేస్తున్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం చేసేంత వరకు అంతా నిబంధనల ప్రకారమే నడుచుకోవాల్సి ఉంటుంది. ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వినాయక ఉత్సవాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘాను సారిస్తుంది. అయితే ఇచ్చోడ మండలం ముక్ర(కె) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షిసుభాష్ మట్టితో ప్రత్యేకంగా తయారు చేసిన విత్తన వినాయకుడిని జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు అందజేశారు.

### గణేష్ మండపాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు

: అఖిల్ మహాజన్, ఎస్పీ ఆదిలాబాద్



జిల్లాలో అన్ని గణేష్ మండపాల వద్ద ప్రత్యేక నిఘాను సారిస్తున్నాం. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. ప్రత్యేక పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. అలాగే జియో ట్యాగింగ్ ద్వారా ఉత్సవాల పై పర్యవేక్షణ ఉంటుంది. వినాయకులను నిమజ్జనం చేసే పెన్‌గంగా పరిసర ప్రాంతంలో కూడా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తాం. నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకుని పోలీసులకు సహకరించాలి. జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగింది.

### మండపాలకు ఫ్రీ కరెంట్

మునుపెన్నడు లేనివిధంగా ఈ యేడు గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. ఇందుకు గాను విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్‌లో నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక కిలో వాట్ విద్యుత్ వినియోగానికి ప్రభుత్వం రూ.1560లను చెల్లించనుంది. నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించాలని అధికారులు పేర్కొంటున్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పట్టణంలో వేలాడుతూ.. నిరుపయోగంగా ఉన్న కేబుల్ లైన్లను అధికారులు తొలగిస్తున్నారు. ఇప్పటికే కేబుల్ ఆపరేటర్లకు ఆదేశాలను జారీ చేశారు. వినాయక విగ్రహాలను తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.



### డీజేలకు నో పర్మిషన్

గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనం వరకు డీజేలకు ఎలాంటి పర్మిషన్ లేదంటూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మహారాష్ట్ర నుంచి డీజేలను తీసుకువచ్చి అద్దెలకు ఇస్తే కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన డీజే

(తరువాయి 6వ పేజీలో....)



ఎస్పీకి పూల మొక్క అందిస్తున్న శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి

## ఎస్పీని కలిసిన శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి భూషరెడ్డి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నూతనంగా జిల్లాకు విచ్చేసిన శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి చిన్నవిశ్వనాథ భూషరెడ్డి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్క అందజేశారు. అనంతరం జిల్లాలోని పరిస్థితులపై ఇరువురు అధికారులు చర్చించారు.



కేటీఆర్‌తో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భూక్యా జాన్సన్ నాయక్

## కేటీఆర్‌ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ శాసన సభ్యుడు అనిల్ జాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ స్థితిగతులపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు.

## రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

● కలెక్టర్ రాజర్షి షా ● సిరికొండ మండలంలో పర్యటన.. ఆకస్మిక తనిఖీలు ● ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటచేల పరిశీలన



పంట నష్టపోయిన రైతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్



సొసైటీ ఉప కేంద్రంలో యూరియా స్టాక్ గురించి తెలుసుకుంటూ..

ఆదిలాబాద్(సిరికొండ), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఇటీవల భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటాం అని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆయన సిరికొండ మండలంలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలకు దెబ్బతిన్న పత్తి, మొక్క జొన్న పంటలను పరిశీలించి, పంటనష్టం జరిగిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిక్‌మాన్ ప్రాజెక్ట్‌కి గేట్లు ఏర్పాటు చేయకపోవడంతోనే నీటి ప్రవాహం పెరిగి ఒకేసారి వరదనీరంతా పంటపొలాల్లోకి చేరడంతో పంటలు కొట్టుకుపోయి భారీ నష్టం వాటిల్లిందని, చిక్మాన్ ప్రాజెక్టుకి గేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి సిరికొండ లోని ప్రాథమిక సహకార వ్యవసాయ ఉపకేంద్రాన్ని సందర్శించి యూరియా స్టాక్, ఈ పాస్ యంత్రాల పనితీరు, నానో యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు క్యూ లైన్ కట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకోకుండా అవసరమైన మేరకు మాత్రమే తీసుకోవాలని, రైతులకు సరిపడేంతా యూరియా ఉందని తెలిపారు. అనంతరం మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం చేస్తున్న విద్యార్థులను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో పిల్లల హాజరు శాతం ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని పాఠశాల ప్రత్యేకాధికారిణికి సూచించారు. యూనిఫామ్స్, ల్యాబ్ మెటీరియల్స్ ఐఎఫ్‌పి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది యొక్క ప్రతిరోజూ ఎఫ్ఆర్ఎస్‌ని, హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ దిశగా సలహాలు సూచనలను అందించారు. తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో రవీందర్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, డీఏవో శ్రీధర్ స్వామి, ఏవో శ్రద్ధారాణి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీ పాఠశాలలో వంట సరుకులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

### వరద ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార మార్గాలు

**ఆదిలాబాద్ టౌన్:** వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, తదితర అంశాలపై కలెక్టర్ రాజర్షిషా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రలతో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చర్చించారు. దెబ్బతిన్న రోడ్లను అంచనాలతో తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించడం, ఇళ్ల ముంపునకు గురికాకుండా శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం చూపడం, నీట మునిగిన ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇంటి స్థలం ప్రతిపాదన, నీటిపారుదల ప్రాజెక్టుల తాత్కాలిక, శాశ్వత మరమ్మతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు రూపొందించిన పీపీటీని పరిశీలించారు. వర్షానికి దెబ్బతిన్న నాళాలు, మినీ బ్రిడ్జ్‌లను పర్మినెంట్‌గా సరి చేసేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు. చిన్నపాటి డ్యామేజ్‌లకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి పరిష్కారం చూపాలన్నారు. కాగా మండలాల్లో నష్టం వివరాలను తహసీల్దార్లు కలెక్టర్‌కు వివరించారు.



గురుకుల కళాశాలలో భోజనం పరిశీలిస్తున్న పీవో



విద్యార్థుల సామర్థ్యం పరిశీలిస్తున్న ఖుష్బుగుప్తా

## గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా

ఉట్నూర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గుమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో జూనియర్ కళాశాలల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలను సందర్శించి అక్కడి ఉపాధ్యాయునికి షోకాజ్ మెమో జారీ చేసిన విధంగానే మంగళవారం ఆసిఫాబాద్‌లోని గురుకుల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక శాస్త్రం బోధించాల్సిన ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉండకుండా ప్రిన్సిపాల్ రూమ్‌లో కాలక్షేపం చేస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల, గురుకుల పాఠశాలలు కళాశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతీరోజు వంటగది, స్టోర్‌రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు

నేరడిగొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గణేష్ మండపాలను విద్యుత్ లైన్ల కింద, విద్యుత్ లైన్లకు ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదని ఎస్ఐ ఇమ్రాన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండపాలలో ఈఎల్‌సీబీ (ఎర్త్ లీకేజీ సర్క్యూట్ బ్రేక ర్), అవసరమైన ఎంసీబీఎస్ ఏర్పాటు చేయాలని, మండపాల వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయించాలన్నారు. వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలన్నారు. కనెక్ట్ అయిన లోడ్‌కు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగించాలని, విద్యుత్ వైర్లు ఇనుప పైప్‌లకు తగలకుండా చూడాలని, వైర్లు నేల మీద వేయరాదన్నారు. తప్పనిసరిగా వేయాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల నిర్మాణంలో ఇనుప పైప్‌లు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలని, సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తరువాత సంబంధిత లైన్‌మెన్ లేదా జేఏల్ఎం అనుమతి లేకుడా మార్పులు చేయరాదని పేర్కొన్నారు.